నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# ములుగు
# జయశంకర్ భూపాలపల్లి

సోమవారం 20 నవంబర్ 2023
MONDAY, NOVEMBER 20, 2023
MULUGU
JAYASHANKAR BHUPALPALLY
పేజీలు : 12
PAGES



భద్రాచలం రోడ్ షోలో మాట్లాడుతున్న మంత్రి కేటీఆర్. చిత్రంలో భద్రాచలం బీఆర్ఎస్ అభ్యర్థి తెల్లం వెంకట్రావు

## మా కుటుంబాన్ని మించిన రామభక్తులెవరు..?

- నా పేరులోనే రాముడున్నాడు..
- అధికారంలోకి రాగానే యాదాద్రి తరహాలో భద్రాద్రి ఆలయ అభివృద్ధి
- భద్రాచలానికి వరద ముప్పును శాశ్వత ప్రాతిపదికన నివారిస్తాం
- నియోజకవర్గంలో 16 వేల మందికి పోడు పట్టాలు ఇచ్చినం
- భద్రాచలం రోడ్‌షోలో బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్

2లో

భద్రాచలంపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు అపారమైన ప్రేమ, సీతారాములపై భక్తి ఉందని, ఈ కారణంతోనే కొత్తగూడెం జిల్లాకు భద్రాద్రిగా నామకరణం చేశారని బీఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ అన్నారు. కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావును గెలిపించాలని కోరుతూ ఆదివారం కేటీఆర్ భద్రాచలం పట్టణంలో రోడ్‌షో నిర్వహించారు. తమ పార్టీ మళ్లీ అధికారంలోకి రాగానే యాదాద్రి తరహాలో భద్రాద్రి ఆలయాన్ని సకల హంగులతో తీర్చిదిద్దుతామన్నారు. గోదావరి వరద ముప్పు తప్పించేందుకు కరకట్ట నిర్మిస్తామన్నారు. నియోజకవర్గంలో 16వేల ఎకరాలకు పోడు పట్టాలు ఇచ్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్నారు.

*- ఖమ్మం, నవంబర్ 19 (నమస్తే తెలంగాణ ప్రతినిధి)*



ప్రజా ఆశీర్వాద సభకు హాజరైన బీఆర్ఎస్ శ్రేణులు, ప్రజలు

*ఐదేళ్లలో శ్రీధర్‌బాబు ఎవరికైనా సాయం చేసిండా?*

- అలాంటి వ్యక్తి మీకు అవసరమా ?
- మంథని నియోజకవర్గాన్ని సీఎం కేసీఆర్ దత్తత తీసుకుంటున్నడు
- రేపు మళ్లీ సీఎం అయ్యాక.. ఈ గడ్డ కేసీఆర్ నియోజకవర్గమవుతుంది
- ఐదేళ్లలో ఊహించని అభివృద్ధి జరుగుతది
- కాటారం ప్రజా ఆశీర్వాద సభలో ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

12



కాటారం ప్రజా ఆశీర్వాద సభలో పుట్ట మధును గెలిపించాలని కోరుతున్న ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత

# మనసున్న మధును గెలిపించుకోవాలి

'మీకు ఎమ్మెల్యేగా ఉన్న శ్రీధర్‌బాబు ఐదేళ్లలో ఏం చేసిండో చెప్పమనండి. ఎవరైనా పని కోసం వెళ్తే ఇదేమైనా మా ప్రభుత్వమా అని తిరిగి పంపేటోడని విన్నా.. మరి అలాంటి వ్యక్తి మీకు అవసరమా? మనసున్న మనిషి పుట్ట మధూకర్‌ను గెలిపిస్తే మీ కలలు సాకారమవుతాయి.' అని ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. కాటారం మండల కేంద్రంలో ఆదివారం సాయంత్రం మంథని ఎమ్మెల్యే అభ్యర్థి పుట్ట మధుకు మద్దతుగా జరిగిన ప్రజా ఆశీర్వాద సభలో ఆమె మాట్లాడారు. కాటారంతో తనకు అవినాభావ సంబంధం ఉందని, ఉద్యమ సమయంలో కాంగ్రెస్సోళ్లు తనను వెళ్లగొట్టే ప్రయత్నం చేసినా ఇక్కడి ప్రజలు అండగా నిలిచారన్నారు. ఈ ఎన్నికలు ధర్మపోరాటంతో సమానమని, అధర్మాన్ని గెలిపించి చీకటి రోజులు తెచ్చుకోవద్దని ప్రజలను కోరారు. మధును గెలిపిస్తే నియోజకవర్గానికి సీఎం కేసీఆర్ రూ.వెయ్యి కోట్లు ఇస్తా అని చెప్పారని, మంథనిని ఆయన దత్తత తీసుకుంటున్నారని చెప్పారు. రేపు మూడోసారి సీఎం అయ్యాక ఇది కేసీఆర్ నియోజకవర్గంగా ఐదేళ్లలో ఎంతో అభివృద్ధి చెందుతుందన్నారు. ఇప్పటికైనా ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని ప్రజలకు విజ్ఞప్తి చేశారు.

*- కాటారం, నవంబర్ 19*

## నేడు స్టేషన్‌ఘన్‌పూర్‌కు ప్రగతి ప్రదాత..

- ప్రజా ఆశీర్వాద సభకు రానున్న.. బీఆర్ఎస్ అధినేత, సీఎం కేసీఆర్
- శివారెడ్డిపల్లి శివారులో భారీ బహిరంగ సభ
- నియోజకవర్గ నలుమూల నుంచి లక్ష మంది తరలివచ్చే అవకాశం
- ఏర్పాట్లు పరిశీలించిన బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్సీ కడియం శ్రీహరి

2

## బీఆర్ఎస్‌ది సంక్షేమ పాలన

- పదేళ్లలోనే అన్ని రంగాల్లో నియోజకవర్గ అభివృద్ధి
- సీఆర్ నగర్‌కు 40 డబుల్ బెడ్రూం ఇళ్లు ఇచ్చా..
- మిషన్ భగీరథతో తాగునీటి సమస్య తీర్చా..
- మరోసారి ఆశీర్వదిస్తే మరింత అభివృద్ధి చేస్తా.. భూపాలపల్లి అభ్యర్థి వెంకటరమణారెడ్డి.. మంచి మనసున్న గండ్రను గెలిపించండి
- ఇక్కడ బీఆర్ఎస్ గెలిస్తే.. కేసీఆర్ మూడోసారి సీఎం
- మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ మధుసూదనాచారి

10లో



మంగపేట మండలంలో నిర్వహించిన ప్రచారంలో మాట్లాడుతున్న ములుగు అభ్యర్థి నాగజ్యోతి

## డబ్బు సంచులు కాదు.. ప్రజా సంక్షేమమే లక్ష్యం

- ములుగు అభివృద్ధికి అడ్డంకిగా ఉన్న కాంగ్రెస్‌ను భూస్థాపితం చేయాలి
- బీఆర్ఎస్ ప్రభుత్వంలో రూ.400కే గ్యాస్ సిలిండర్
- పేదలకు పక్కా ఇండ్లు కట్టించాకే నేను ఇల్లు కట్టుకుంటా
- బీఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి
- మంగపేట మండలంలో విస్తృత ప్రచారం

12



సీఆర్ నగర్‌లో నిర్వహించిన ఎన్నికల ప్రచారంలో మాట్లాడుతున్న భూపాలపల్లి ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి గండ్ర వెంకటరమణారెడ్డి